టీజీఐఐసీ జోనల్ మేనేజర్ బదిలీ

● అనురాధ నియామకం


మాధవి

జీడిమెట్ల, జూన్23 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఇండస్ట్రీయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) మేడ్చల్, సిద్దిపేట జోన్ జోనల్ మేనేజర్ బెల్లంకొండ మాధవి బదిలీఅయ్యారు. ఎనిమిదేళ్లుగా జీడిమెట్ల టీజీఐఐసీలో విధులు నిర్వహిస్తున్న మాధవిని ప్రధాన కార్యాలయంలో అసెస్ట్ మేనేజ్‌మెంట్ వింగ్‌కు జనరల్ మేనేజర్‌గా బదిలీ చేశారు. అదే విధంగా డిప్యూటీ జనరల్ మేనేజర్ సిహెచ్.జ్యోతిని కూడా కరీంనగర్ జోనల్ మేనేజర్‌గా (ఎఫ్ఏసీ) బదిలీ చేశారు. మేడ్చల్, సిద్దిపేట జోన్ జోనల్ మేనేజర్‌గా పటాన్‌చెరు జోనల్ మేనేజర్‌గా పని చేస్తున్న ఎం.అనురాధను నియమించారు. సోమవారం బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. మాధవి గత ఎనిమిది సంవత్సరాలుగా ఒకే చోట పని చేశారు. జీడిమెట్ల, షామీర్‌పేట్, మేడ్చల్ ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలను పరిరక్షించడంలో విఫలమయ్యారన్నా ఆరోపణలు ఉన్నాయి. గత ప్రభుత్వంలో పనిచేసిన కొందరు ఉన్నతాధికారుల అండదండలతో తన హవాకొనసాగించిన మాధవి ఎట్టకేలకు బదిలీ అయిందని తెలిపారు.


ఎంపీ ఈటల, కాంతారావు సమక్షంలో బీజేపీలో చేరుతున్న బీఆర్ఎస్ నాయకులు

తెలంగాణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

కూకట్‌పల్లి, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో పూర్తిస్థాయి అభివృద్ధి జరగాలంటే బీజేపీతోనే సాధ్యమవుతుందని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో కూకట్‌పల్లి సర్కిల్ వివేకానందనగర్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా, నియోజకవర్గ స్థాయికి చెందిన 50 మంది నాయకులు ఆదివారం ఈటల సమక్షంలో బీజేపీలో చేశారు. ఈ సందర్భంగా నాయకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ... కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ సహకారంతోనే రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నామన్నారు. కార్యక్రమంలో మర్రి అజేయ్‌కుమార్‌ముదిరాజ్, రామకృష్ణ, కిషోర్, నాని, దినేష్, లోకేష్, జావేద్, వంశీ, మధుమోహన్‌చంద్ర, సోయల్, కిరణ్‌కుమార్ తదితరులు పార్టీలో చేరారు.

దైవచింతనతో మానసిక ప్రశాంతత

పేట్‌బషీరాబాద్, జూన్ 23(ఆంధ్రజ్యోతి): దైవచింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని ఎన్‌హెచ్-44 రహదారి ప్రక్కనే గల దుర్గామాత ఆలయ12వ వార్షికోత్సవం, బోనాల పండుగ ఉత్సవాలు ఆదివారం ఘనంగాజరిగాయి. ఈ పూజలకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే

గాజులరామారం, జూన్ 23(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. గాజులరామారం డివిజన్ మిథిలానగర్‌లో విజయదుర్గ అమ్మవారి 7వ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, శంకర్‌గుప్తా, రవీంద్రనాధ్‌ఠాగూర్ పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కల్పించాలి


మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

నిజాంపేట్, జూన్ 23 (ఆంధ్రజ్యోతి): దేశంలో మహిళలు అణగ తొక్కబడుతున్నారని, పురుషుల నుంచి మహిళలకు రక్షణ కల్పించాలని సంపాదకులు ఆర్ సుధాభాస్కర్ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సీపీఐ పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణా తరగతులు ప్రగతినగర్, సుందరయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశం హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ వెంకటరామయ్య, కీలుకాని లక్ష్మణ్, లింగస్వామి, చంద్రశేఖర్, బీరప్ప పాల్గొన్నారు.

గోపన్‌పల్లి తండా పెద్దచెరువు పరిశీలన

రాయదుర్గం, జూన్ 23 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ గోపన్‌పల్లి తండాలోని పెద్దచెరువులో చేరిన కాలుష్యం నీటి కారణంగా చేపలు చనిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామం నుంచి వెలువడే కలుషిత నీరు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా చెరువులోకి వదిలారని, దీంతో చేపలు మృతి చెందాయన్నారు. దీంతోనే చేపలు మృతిచెందాయని తెలిపారు. చెరువులోకి కలుషిత నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోలేదని వాపోయారు. మత్స్యకారులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో స్థానికులు రంగస్వామి, నగేష్,విక్రమ్, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో బలిదాన్ దివస్

హైదర్‌నగర్, జూన్ 23 (ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీ (జనసంఘ్) వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్(వర్ధంతి) ఆదివారం ఆల్విన్‌కాలనీ లాస్ట్ బస్టాప్ దగ్గర బీజేపీ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్ పాల్గొని నాయకులతో కలిసి ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాజానికి ఆయన చేసిలు ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్‌రావు, నరేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు, నాయకులు పాల్గొన్నారు.



ప్రకాష్‌గౌడ్ చేతులమీదుగా నియామకపత్రాన్ని అందుకుంటున్న నాగరాజు

టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ కార్యదర్శిగా కర్క నాగరాజు

బాలానగర్, జూన్ 23(ఆంధ్రజ్యోతి): టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శిగా కర్క నాగరాజు ఆదివారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా టీపీసీసీ లేబర్ సెల్ రాష్ట్ర చైర్మన్ ఆర్.ప్రకాష్‌గౌడ్ నాగరాజుకు నియామక పత్రాన్ని పలు సూచనలు చేశారు. నాగరాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో గ్రేటర్ కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన ప్రకాష్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు సప్పిడి భాస్కర్, హెచ్ఏఎల్ ఐఎన్‌టీయూసీ కార్మిక యూనియన్ అధ్యక్షుడు సబ్గతుల్లా, వై. భాస్కర్‌రావు, సదా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబకలహాలతో చెరువులోకి దూకిన మహిళ



గాజులరామారం, జూన్ 23(ఆంధ్రజ్యోతి): కుటుంబకలహాలతో ఓ మహిళ చెరువులోకి దూకిఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. ఓవ్యక్తి చెరువులోకి దిగి తాడు సహాయంతో ఆ మహిళను కాపాడి ఒడ్డుకు చేర్చాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సూరారం సాయిబాబానగర్, ముత్యాలమ్మ బస్తీకి చెందిన తన్నీరు పద్మ, శ్రీనివాస్ దంపతులు. వీరికి ఒక కుమార్తె ఉంది. కొంత కాలంగా భర్త శ్రీనివాస్ మద్యానికి బానిసై తరచుగా భార్యను హింసించేవాడు. దీంతో పద్మ జీవితంపై విరక్తి చెంది, ఆదివారం సూరారం కట్ట మైసమ్మ చెరువులోకి దూకింది. ఇది గమనించిన స్థానికుల్లో అక్కడే ఉన్న ఓ వ్యక్తి చెరువులోకి దిగి ఆ మహిళను కాపాడి అనంతరం పోలీసుల కు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, ఆ మహిళను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి భార్యాభర్తలకు కౌన్సిలింగ్ ఇచ్చారు.

ట్రాఫిక్ ఉల్లంఘనులపై ఉక్కుపాదం


రాంగ్ సైడ్ డ్రైవింగ్‌లో స్వాధీనం చేసుకున్న వాహనాలు, డ్రంకెన్‌డ్రైవ్‌లో పాల్గొన్న పోలీసులు

హైదరాబాద్ సిటీ, జూన్ 23 (ఆంధ్రజ్యోతి): అతివేగం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, మద్యం మత్తులో వాహనాలు నడపడం, నిబంధనలు పాటించకపోవడం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా గుర్తించిన సైబరాబాద్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి పలువురిపై కేసులు

కేసులు నమోదు.. వాహనాల సీజ్

నమోదు చేసి వాహనాలు సీజ్ చేశారు. ఆదివారం రాంగ్‌సైడ్ డ్రైవింగ్ చేస్తున్న వారిపై 22 కేసులు నమోదు చేసి, 114 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్‌పై ఇప్పటివరకు 122 కేసులు నమోదు చేసి, 631 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసేందుకు అవకాశమున్న ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, ఆన్‌లైన్‌లో చలాన్లు విధించే దిశగా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.

● **డ్రంకెన్ డ్రైవ్‌లో 385 కేసులు**

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 385 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. సీజ్ చేసిన వాహనాల్లో 292 బైకులు, 11 ఆటోలు, 80 కార్లు ఉన్నాయి. 182 కేసులు కేవలం ఐటీ కారిడార్‌లోనే ఉన్నాయని పోలీసులు తెలిపారు.

సీఎం, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం

కూకట్‌పల్లి, జూన్ 23 (ఆంధ్రజ్యోతి): రైతులకు ఏకకాలంలో రూ2 లక్షల రుణమాఫీ చేస్తున్నట్లు మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకొన్న నేపథ్యంలో టీపీసీసీ కార్యదర్శి గాలి బాలాజీ ఆధ్వర్యంలో ఆదివారం కేపీహెచ్‌బీకాలనీలో రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో తమ్మినేని ప్రవీణ్, రామారావు, పొడుగు అప్పారావు, ఫణీంద్ర, పీ.ఆర్.నాయుడు, రాజేష్, సాయి, వెంకటేశ్వరరావు, సంధ్యారాణి, లక్ష్మిఅరవింద, శోభ, లత, రేణుక తదితరులు పాల్గొన్నారు.


కేపీహెచ్‌బీకాలనీ టెంపుల్ బస్టాపులో సీఎం, మంత్రుల

ఈఎంఈ సెయిలింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

అంతర్జాతీయ న్యాయమూర్తుల సెమినార్

అల్వాల్, జూన్ 23 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ ఈఎంఈ సెయిలింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హుస్సేన్‌సాగర్ లేక్ వద్ద అంతర్జాతీయ న్యాయమూర్తుల సెమినార్‌ను ఆదివారం నిర్వహించారు. ఈ ప్రతిష్టాత్మక సెమినార్‌ను మూడు రోజులుగా నిర్వహిస్తుండగా ఆదివారంతో ముగిసింది. ఎంసీఈఎంఈ కమాండెంట్, లెఫ్టినెంట్ జనరల్ నీరజ్‌వర్షనే నేతృత్వంలో సెమినార్‌ను నిర్వహించారు. త్వరలో హుస్సేన్‌సాగర్‌లో అంతర్జాతీయ సెయిలింగ్ వారోత్సవాలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సెయిలింగ్ పోటీలలో పాటించాల్సిన నియమనిబంధనలతో పాటు తీసుకోవాల్సిన పద్దతులపై పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించే వారికి సెమినార్‌లో లెఫ్టినెంట్ జనరల్ నీరజ్‌వర్షనే వివరించారు. 15 ఏళ్ల తరువాత ఈఎంఈ సెయిలింగ్ అసోసియేషన్ అంతర్జాతీయ న్యాయమూర్తుల సెమినార్‌ను భారతదేశంలో నిర్వహించడం గర్వంగా ఉందని నీరజ్‌వర్షనే అన్నారు. ఈ సెమినార్ భారతీయ సెయిలింగ్ కమ్యూనిటీకి ఒక ముఖ్యమైన మైలురాయి అని సూచిస్తుందన్నారు. ఈ సెమినార్‌లో క్రిస్ వాట్స్(జీబీఆర్), రూట్‌సబ్‌నిరన్(థాయిలాండ్), లియోనార్డ్ చిన్(మలేషియా), పోక్‌పాంగ్(థాయిలాండ్) వంటి ప్రముఖ అంతర్జాతీయ జడ్జీలుగా పాల్గొన్నారు.

బాధితుడి ఫిర్యాదుపై అలసత్వం: నాగోల్ ఎస్‌హెచ్‌ఓపై చర్యలు

● సీపీ ఆఫీస్‌కు తాత్కాలిక అటాచ్‌మెంట్

కొత్తపేట, జూన్ 23 (ఆంధ్రజ్యోతి): బాధితుడి ఫిర్యాదుపై అలసత్వం వహించిన నాగోల్ ఎస్‌హెచ్‌ఓ పరశురాంను ఈ నెల 22న సీపీ ఆఫీస్‌కు తాత్కాలిక అటాచ్‌మెంట్ చేస్తూ సీపీ తరుణ్‌జోషీ ఉత్తర్వులు జారీ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.... ఈ నెల 2న ఎల్బీనగర్, ఎన్టీఆర్‌నగర్‌లో సాయినగర్ కాలనీకి చెందిన వీ.మల్లేష్, నరేష్, ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన అనిల్, సాయినగర్‌కు చెందిన జ్యోతి, నాగరాజు, నాగోల్‌కు చెందిన పీ.మనోజ్, సాయినగర్ కాలనీకి చెందిన శశాంక్, సాయినగర్ గుడిసెల్లో ఉండే పవన్‌కుమార్‌తో పాటు మరో ఇద్దరు బాలలు, భరత్‌నగర్‌కు చెందిన దాసరి గౌతం అలియాస్ బద్దు (20) మధ్య గొడవ జరిగింది. గాయపడ్డ గౌతం ఈ నెల 21న నాగోల్ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. ఎస్‌హెచ్‌ఓ పరశురాం కేసు నమోదు చేయడంలో అలసత్వం వహించడంతో బాధితుడు పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో సీపీ తరుణ్ జోషి...పరశురాంను కమిషనరేట్‌కు అటాచ్ చేశారు. ఫిర్యాదుపై స్పందించడంలో అలసత్వం వహించిన ఎస్ఐ మధు, ఏఎస్ఐ అంజయ్యపై కూడా సీపీ చర్య తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎల్బీనగర్ డీఐ సుధాకర్‌ను తాత్కాలికంగా నాగోల్ ఎస్‌హెచ్‌ఓగా విధులు నిర్వహించాలని సీపీ ఆదేశాలు జారీ చేశారు.

సాయినగర్‌లో ఏం జరిగిందంటే!

ఎల్బీనగర్‌లోని ఎన్టీఆర్‌నగర్‌లో ఈనెల 2న నిందితులకు, భరత్‌నగర్‌కు చెందిన దాసరి గౌతం అలియాస్ బద్దు (20) మధ్య గొడవ జరిగింది. గతంలో జువెనైల్ అఫెండర్లకు, గౌతంకు గొడవలు జరిగాయి. గౌతంపై ద్వేషం పెంచుకున్న వారు ప్రధాన నిందితుడైన వీ.మల్లేష్‌తో కలిసి ఈ నెల 2న ఎన్టీఆర్‌నగర్‌లో గొడవపడ్డారు. అప్పటినుంచి గౌతం కదలికలను గమనిస్తూ అతడిని అంతం చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ నెల 6వ తేదీ తెల్లవారుజామున నాగోల్, సాయినగర్ కాలనీలోని ఓ స్నేహితుడి ఇంట్లో ఉన్న గౌతంను బయటకు లాక్కొచ్చి కులం పేరుతో దుర్భాషలాడుతూ టెలిఫోన్ స్తంభానికి కట్టేసి విచక్షణారహితంగా కొట్టారు. బాధితుడి వద్ద ఉన్న సెల్‌ఫోన్, రూ 15 వేల నగదు తీసుకుని పారిపోయారు.

ఈ నెల 21న గౌతం నాగోల్ పీఎస్‌లో ఫిర్యాదు చేయగా ఎస్‌హెచ్‌ఓ స్పందించలేదు. దీంతో పోలీసు ఉన్నతాధికారులను ఆశ్రయించాడు. ఉన్నతాధికారుల ఆదేశాలతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఈ నెల 22న 8 మంది నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇద్దరు జువెనైల్ అఫెండర్లను రెస్క్యూ హోంకు తరలించారు. నిందితులపై హత్యాయత్నం, కిడ్నాప్, ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేశారు.


మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

సెలూన్‌షాపులో అగ్నిప్రమాదం

పేట్‌బషీరాబాద్, జూన్ 23(ఆంధ్రజ్యోతి): విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఓ సెలూన్‌షాపు కాలి బూడిదైంది. జీడిమెట్ల గ్రామం, మహాత్మాగాంధీ విగ్రహం సమీపంలో గల ఉప్పల సెలూన్ షాపు రోజు మాదిరిగానే షాపు తెరచిన యజమాని వచ్చి షాపును తెరిచి స్విచ్‌ను వేయగా ఒక్కసారిగా ఏసీ నుంచి పొగ, మంటలు చెలరేగాయి. దీంతో షాపు యజమాని పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోగా, సుమారు రూ.3లక్షలు ఆస్తి నష్టం జరిగినట్టు పోలీసులకు షాపు యజమాని వివరించారు. మొదటి అంతస్తులో మంటలు, పొగలు రావడంతో రెండో అంతస్తులోని ఆఫీసులో పని చేస్తున్న సిబ్బంది అస్వస్తకు గురయ్యారు.


మంత్రికి వినతిపత్రం ఇస్తున్న సాహితీ సంస్థల నిర్వాహకులు

తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలి

రవీంద్రభారతి: పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని సాహితీ సంస్థల అధినేతలు కోరారు. ఆదివారం రవీంద్రభారతి ప్రాంగణంలోని సాంస్కృతిక శాఖ మంత్రి కార్యాలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తెలుగు భాషా చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు పి.బడేసాబ్, దర్పణం సాహిత్య వేదిక ఉపాధ్యక్షుడు శ్రీరామకృష్ణ, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-3, 4 నోటిఫికేషన్‌లలో టైపిస్ట్, స్టెనోగ్రాఫర్ పోస్టులను పెంచాలి

నల్లకుంట: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగులకు తీరని అన్యాయం జరిగిందని తెలంగాణ రికగ్నైజ్డ్ టైప్ రైటింగ్, షార్ట్‌హ్యాండ్ కంప్యూటర్ అసోసియేషన్ నేతలు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా గ్రూప్-3, 4 నోటిఫికేషన్‌లో టైపిస్ట్, స్టెనోగ్రాఫర్ పోస్టులను పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్ బాలిగ, ప్రధాన కార్యదర్శి వెంకటేశం, కోశాధికారి వివేక్ మాట్లాడారు.

తెలుగు భాషను పరిరక్షించుకోవాలి

రవీంద్రభారతి, జూన్ 23 (ఆంధ్రజ్యోతి): తెలుగు భాషను పరిరక్షించుకునేందుకు రెండు రాష్ట్రాల ప్రజలతోపాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారు కృషి చేయాలని ప్రముఖ సాహితీవేత్త పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ అన్నారు. ఆదివారం రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్‌లో తెలుగు కవితా వైభవం(తెలుగు అభివృద్ధి సమితి) ఆధ్వర్యంలో తెలుగు భాషాభివృద్ధి - మన కృషి అనే అంశంపై చర్చాగోష్టి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొలకలూరి ఇనాక్ కవులను, రచయితలను సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలుగు భాషను పాఠశాల స్థాయి నుంచే బతికించుకోవాలని అన్నారు. ప్రభుత్వ బడులతో పాటు ప్రైవేటు పాఠశాలల్లో తెలుగు భాష బోధన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. మాతృభాషను మరువవద్దన్నారు. సాహిత్యాన్ని కాపాడుకోగలిగితే భాషను బతికించుకోగలుగుతామని అన్నారు. తెలుగు భాష వ్యాప్తి కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.


రామోజీరావు సంతాప సభలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

రామోజీరావుకు వాకర్స్ అసోసియేషన్ సభ్యుల నివాళి

ఫతేనగర్, జూన్ 23(ఆంధ్రజ్యోతి): ఒక్కో ఇటుకను పేర్చుకుంటూ శిఖరంగా ఎదిగిన ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ చెరుకూరి రామోజీరావు అందరికీ మార్గదర్శకుడని ఫతేనగర్ డివిజన్ భరత్‌నగర్‌కాలనీ గుడ్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం భరత్‌నగర్ పార్కులో రామోజీరావు సంతాప సభను ఏర్పాటు చేసి రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంతాపసభలో అసోసియేషన్ సభ్యులు వెంకటేశ్వర్లు, బుచ్చిబాబు, నాగేశ్వర్‌రావు, చారి, శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్‌కుమార్, దామోదర్‌నాయుడు పాండు ముదిరాజ్, రవీందర్, కృష్ణయ్య, వెంకట్ పాల్గొన్నారు.



బాలానగర్ డీసీపీని కలిసిన సీఐ

బాలానగర్: బాలానగర్ జోన్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన కే.సురేశ్‌కుమార్‌ను బాలానగర్ సీఐ నవీన్‌కుమార్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. డీసీపీని కలిసి ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్‌నగర్ డివిజన్ నిజాంపేట రోడ్డుకు చెందిన గుడిపూడి వెంకటరావుకు వైద్యఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారా విడుదలైన రూ.1.5 లక్షల విలువైన చెక్కును ఆదివారం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సప్తగిరికాలనీలోని తన నివాసంలో లబ్ధిదారుకు అందజేశారు.

\- వివేకానందనగర్‌కాలనీ, ఆంధ్రజ్యోతి

'మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

బంజారాహిల్స్, జూన్ 23 (ఆంధ్రజ్యోతి): మహనీయుల జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధికి పాటుపడాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బోజిరెడ్డి అన్నారు. శ్యామాప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా ఫిలింనగర్‌లో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశాన్ని ప్రపంచ పటంలో అగ్రభాగాన ఉంచేందుకు స్వాతంత్ర్యం రాకముందు నుంచి అనేకమంది ప్రాణాలు అర్పించారన్నారు. వారు చేసిన త్యాగ ఫలాలు ప్రస్తుత తరం అనుభవిస్తోందన్నారు. కార్యక్రమంలో గడ్డం వెంకటస్వామి, శ్రీనివాస్, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



● **నివాళి**

శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్‌పల్లి డివిజన్ పరిధి పాపిరెడ్డినగర్‌లో శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బీజేపీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రవికుమార్ యాదవ్, మణిభూషన్, రామరాజు, భూపాల్‌రెడ్డి, పర్వతాలు, నరేందర్‌రెడ్డి, నర్సింగ్‌రావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

\- వివేకానందనగర్‌కాలనీ, ఆంధ్రజ్యోతి

షూటింగ్ పోటీల విజేతలకు పతకాలు

రాయదుర్గం, జూన్ 23 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రైఫిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 10వ తెలంగాణ రాష్ట్ర షూటింగ్ పోటీలు ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ వెంట్‌లో సుమారు 300లకు పైగా షూటర్స్ పాల్గొని అసాధారణ ప్రతిభను క్రీడానైపుణ్యాన్ని ప్రదర్శించారు. టీఆర్ఏ అధ్యక్షుడు అమిత్‌సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో క్రీడా నైపుణ్యాన్నిపెంపొందించాయి. గచ్చిబౌలిలోని సాట్స్ షూటింగ్ రేంజ్‌లో ఆదివారం జరిగిన అవార్డుల ప్రధానోత్సవాల్లో పలు విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలను సత్కరించారు.


పతకాలు సాధించిన విజేతలు

10ఎంఎం రైఫిల్, 10ఎం ఓపెన్ సైట్ రైఫిల్, ట్రాప్‌ఈవెంట్ ఈపోటీల్లో ఉన్నాయి. ఎస్25/ క్లేపావురం చాంపియన్‌షిప్‌మాస్టర్‌కు వాసిప్ హసన్‌లతీఫ్ 42/50 వ్యక్తిగత స్కోర్‌తో గోల్డ్ మెడల్ అందుకున్నాడు. ఫైజల్ యూసుఫుద్దీన్ 37/50 స్కోరుతో రజిత పతకం సాధించగా, మహ్మద్ ఫతేఫైజ్ బిన్ జంగ్ 36/50 స్కోర్‌తో కాంస్య పతకం సాధించాడు. ఎస్24/10ఎం(ఎన్ఆర్) రైఫిల్ చాంపియన్ షిప్ జూనియర్ మహిళ వ్యక్తిగత విభాగంలో లాఖిఅబిషేక్ మహేశ్వరి 396/400 స్కోర్‌తో గోల్డ్‌మెడల్ పొందారు. వెరబెలి మహతికి స్విలర్ మెడల్ సాధించింది. పురుషుల వ్యక్తిగత విభాగంలో ఎస్19 (10ఎఎం రైఫిల్) పురుషుల విభాగంలో దనూష్ 398/400స్కోర్‌తో గోల్డ్‌మెడల్ అందుకున్నారు. విక్రాంత్‌రాజ్ దుర్గల 395/400 స్కోర్‌తో రజత పతకం పొందాడు. రోహన్ సిరిగడి 391/400 స్కోర్‌తో క్యాంస పతకం సాధించాడు. ఈ అవార్డుల కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మాజీ డీజీపీ, ప్రస్తుత రోడ్‌సెఫ్టి అథారిటీ చైర్మన్ అంజనీకుమార్ పాల్గొని విజేతలకు పతకాలు అందజేశారు.